క్లుప్తంగా

ఉపాధ్యాయురాలి డిప్యుటేషన్ రద్దు

నల్లగొండ: నాంపల్లి మండలం నర్సింహుల గూడెం ఎంపీపీఎస్‌కు చెందిన ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలు పి.రోహిణికి మునుగోడు మండలం పులిపలుపుల ఎంపీపీఎస్ పాఠశాలకు ఇచ్చిన డిప్యుటేషన్‌ను డీఈఓ భిక్షపతి రద్దుచేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మునుగోడు ఎంఈఓ ఆమెను విధుల నుంచి రిలీవ్ చేయాలని.. నాంపల్లి ఎంఈఓ ఆమెను విధుల్లో చేర్చుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఓగోడు వాసికి డాక్టరేట్


కె. శ్రీకాంత్ కుమార్

నకిరేకల్ : సమాజ సేవలో విశిష్ట కృషి చేసినందుకు నకిరేకల్ మండలం ఓగోడు గ్రామానికి చెందిన కందుకూరి శ్రీకాంత్‌కుమార్‌కు డాక్టరేట్ పట్టాను హైదరాబాద్‌లోని మాజిక్, ఆర్ట్స్ యూనివర్సిటీ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా శ్రీకాంత్‌కుమార్ మాట్లాడుతూ తన తండ్రి కందుకూరి సోమయ్య స్ఫూర్తితోనే తనకు ఈ గౌరవం దక్కిందన్నారు.

పుస్తకావిష్కరణ

రామగిరి(నల్లగొండ): పున్నమి అంజయ్య రచించిన పుస్తకాన్ని ప్రముఖ కవి రచయిత డాక్టర్ కర్నాటి లింగయ్య హైదరాబాద్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాలలోని 126 మంది కవులు, రచయితల కవితలు గేయాలు పద్యాలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించడం తన అదృష్టమన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

చిట్యాల: విద్యార్థులు ఆత్మవిశ్వాసం, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ గూడూరి అంజిరెడ్డి అన్నారు. చిట్యాల, చిన్నకాపర్తి జెడ్పీహెచ్ఎస్‌లలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్‌గౌడ్ అధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నిర్వహించిన యువవికాసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సుశీల, భూపాల్‌రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ యర్రమాద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహగౌడ్, జాయింట్ కార్యదర్శి పంతంగి కరుణాకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

20న భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ

నల్లగొండ టౌన్ : భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ ఈ నెల 20న నల్లగొండలో నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం తెలిపారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దండెంపల్లి సత్తయ్య, అవుట రవీందర్, సుందరయ్య, దేవరంపల్లి వెంకట్‌రెడ్డి, జయప్రకాష్, నాగరాజు, జక్కల సత్తయ్య, శంకర్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మునుగోడు: ప్రభుత్వం నూతనంగా నియమించిన గ్రామ పాలన అధికారులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మునుగోడు మండలంలో మొత్తం 28 గ్రామాలు ఉండగా 10 రెవెన్యూ క్లస్టర్లు ఏర్పాటు చేశారు. క్లస్టర్‌కు ఒక అధికారి చొప్పున నియమించారు. మునుగోడు క్లస్టర్ గ్రామ పాలన అధికారిగా బొల్లేదు లింగస్వామి, చల్మెడ-పందుల శ్రవణ్ కుమార్, చీకటిమామిడి-దూదిపాల శ్రీనివాస్‌రెడ్డి, కొంపల్లి-లోయపల్లి సైదులు, గూడపూర్-బకరం దయాకర్, ఇప్పర్తి-మేడి ఈశ్వరయ్య,పలివెల-పోషబోయిన యాదయ్య, ఊకొండి-సాగర్ల లింగయ్య, పులిపలుపుల-పట్టేటి అశోక్, కొరటికల్ క్లస్టర్‌కు గణిపల్లి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు.

తహసీల్దార్‌కు వినతి

నాంపల్లి: వడ్డేపల్లి గ్రామంలో సర్వే నంబర్ 400 లో ప్లాట్ల సమస్య పరిష్కరించాలని కోరుతూ దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య మంగళవారం తహసీ ల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్లాట్లలో కొందరు హద్దు రాళ్లు తొలగించి దౌర్జన్యం చేస్తున్నారని వివరించారు.

ఫుడ్ ఫెస్టివల్

నల్లగొండ టూటౌన్: మున్సిపాలిటీ, మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ పట్టణంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. నల్లగొండలోని అన్నపూర్ణ క్యాంటిన్ వద్ద పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన వివిధ రకాల వంటలకు సంబంధించిన స్టాల్స్ ప్రదర్శించి ప్రజలకు విక్రయించారు.

సీహెచ్‌సీ సందర్శన

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఎంపీసీ, బైపీసీ మొదటి, ద్వితీయ సంవత్సరాల విద్యార్థినులు ఒకేషనల్ ట్రైనర్ ఇ.లక్ష్మీ సమక్షంలో మంగళవారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)ను సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను విద్యార్థినులు పరిశీలించారు.

మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

నల్లగొండ: ఆదికర్మ యోగా అభియాన్ రెస్పాన్సివ్ గవర్నెన్స్ జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలు జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో ప్రారంభమైనట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం.చత్రునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ట్రైనర్లకు ఈ నెల 10వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు

డిగ్రీ కళాశాలలో విద్యార్థులు కరువు!

- అన్ని సౌకర్యాలు ఉన్నా చేరడానికి ఆసక్తి చూపని విద్యార్థులు
- ఇతర ప్రాంతాల్లో చదవడానికే మొగ్గు
- కళావిహీనంగా చండూరు కళాశాల


చండూరు డిగ్రీ కళాశాల భవనం


కళాశాలలో ఉన్న కంప్యూటర్ ల్యాబ్

చండూరు : మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు ఉన్నా విద్యార్థులు చేరడం లేదు. కళాశాలలో తరగతి గదులు, సరిపడా బోధనా సిబ్బంది, అన్ని విభాగాలకు పూర్తిస్థాయి ల్యాబ్‌లు ఉన్నాయి. రూ.5 లక్షల వ్యయంతో కళాశాలలో ఫర్నిచర్, చైర్స్, డెస్కులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన ఫౌండేషన్ నుంచి సమకూర్చారు. అయితే అవన్నీ వినియోగించుకోవడానికి విద్యార్థులే కరువయ్యారు. కళాశాలలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు. కాంట్రాక్ట్ పద్ధతిలో ముగ్గురు అధ్యాపకులు, గెస్ట్ అధ్యాపకులుగా నలుగురు పనిచేస్తున్నారు. 30 కంప్యూటర్లు, ఇంటర్‌నెట్ కనెక్షన్‌తో ల్యాబ్ ఉంది. ఇంకా కొత్తగా 10 కంప్యూటర్‌లు వచ్చాయి. వాటిని ఇంకా వినియోగంలోకి తీసుకురాలేదు. సైన్స్ కోర్సు లేకపోవడం వల్ల సైన్స్ ల్యాబ్ మెటీరియల్ అంతా స్టోర్‌రూంలోనే నిరుపయోగంగా పడి ఉన్నాయి.

2008లో కళాశాల ప్రారంభం..

2008లో కళాశాల ప్రారంభం అయ్యింది. అప్పుడు ఎంపీసీ, బీజెడ్‌సీ, బీఏ, బీకాం గ్రూపుల్లో అడ్మిషన్లు తీసుకున్నారు. కొత్తగా కళాశాల వచ్చిందనే ఉద్దేశంతో అందరి సహకారంతో నాలుగు గ్రూపుల్లో కలిపి 400 అడ్మిషన్లు అయ్యాయి. అప్పటి ప్రిన్సిపాల్, కవి సుంకిరెడ్డి నారాయణరెడ్డి కళాశాల అభివృద్ధిలో కీలకపాత్ర వహించారు. ఆ తరువాత వచ్చిన ప్రిన్సిపాల్.. విద్యార్థుల హాజరు శాతంపై కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవడం, హాజరుశాతం లేని కారణంగా ఫీజులు తీసుకోకపోవడం వల్ల తరువాత విద్యా సంవత్సరాలపై ప్రభావం చూపింది. 2017లో దోస్త్ ఆన్‌లైన్ అడ్మిషన్ల విధానం వచ్చినప్పటి నుంచి చండూరు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య భారీగా తగ్గుతూ వచ్చింది. 2019లో అడ్మిషన్లు కనీసం 12 కూడా రాలేదనే కారణంతో సైన్స్ గ్రూప్‌ను కళాశాలలో తొలగించారు. అప్పుడు సైన్స్ చదివే విద్యార్థులను నల్లగొండ కళాశాలకు తరలించారు. సైన్స్ లెక్చరర్‌లను నల్లగొండ, దేవరకొండలకు బదిలీ చేశారు.

107 మంది విద్యార్థులే ..

ప్రస్తుతం బీఏ ప్రథమ సంవత్సరం 37, ద్వితీయ సంవత్సరం 26, తృతీయ సంవత్సరం 17, బీకాంలో ప్రథమ సంవత్సరం 16 మంది, ద్వితీయ సంవత్సరం ఆరుగురు, తృతీయ సంవత్సరం ఐదుగురు విద్యార్థులు ఉన్నారు. కళాశాల మొత్తం కలిపి 107 మంది విద్యార్థులే ఉన్నారు.

దూర ప్రాంతాల్లో చదివేందుకే మొగ్గు..

కళాశాల ఊరికి దూరంగా ఉండడం, విద్యార్థులు కూడా సొంత మండలంలో కాకుండా జిల్లా కేంద్రం నల్లగొండ లేదా హైదరాబాద్‌కు వెళ్లాలని అనుకోవడం, స్థానికంగా ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలో ఇంటర్‌లో హెచ్‌ఈసీ, సీఈసీ మాత్రమే ఉండడంతో డిగ్రీలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. డాన్‌బాస్కో కళాశాల నుంచి ఒక్క విద్యార్థి కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడం లేదు.

జూనియర్ కళాశాలలే కీలకం



డిగ్రీ కళాశాల సక్రమంగా నడవాలంటే 30 కిమీల చుట్టూ ఉన్న మండలాల్లో జూనియర్ కళాశాలలు ఉండాలి. మహిళా హాస్టల్ కూడా ఉంటే అడ్మిషన్ల కొరత లేకుండా చేయొచ్చు. కళాశాలకు రవాణా సౌకర్యం ఉండాలి. మండలంలో కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించినా తల్లిదండ్రులు, విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదవడానికే ఇష్టపడుతున్నారు.

– డాక్టర్ ఘణశ్యామ్, ప్రిన్సిపాల్ డిగ్రీ కళాశాల, చండూరు

ముగిసిన వంద రోజుల ప్రణాళిక


చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం మంగళవారం ముగిసింది. చివరి రోజు నీలగిరి పట్టణంలోని పలు కాలనీల్లో మున్సిపల్ అధికారులు శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వంద రోజుల కార్యక్రమంలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. మురుగు కాల్వల్లో పూడిక తొలగించామని, వన మహోత్సం కింద మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. పలు కాలనీల్లో అనుమతి లేని భవనాలను గుర్తించామని, అసైన్‌మెంట్ యాప్‌లో వివరాలు పొందుపరిచామన్నారు. ట్రేడ్ లైసెన్స్, కుళాయిలను గుర్తించి క్రమబద్ధీకరించామన్నారు. తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గద్దం శ్రీనివాస్, నంద్యాల ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు


జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది వడ్డేపల్లి వెంకటయ్యపై ఈ నెల 6న జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నల్లగొండ పట్టణంలోని జిల్లా కోర్టు కోర్టు ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయవాది వెంకటయ్య కోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రతివాదులకు నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా ఇబ్రహీంపట్నంకు చెందిన ప్రతివాది కుటుంబ సభ్యులు ఆయనపై దాడి చేసి గాయపరిచారు. దీనిని ఖండిస్తూ రాష్ట్రంలోని పలు కోర్టుల్లో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నగేష్, న్యాయవాదులు వడ్డేపల్లి వెంకటయ్య, మల్లేపల్లి ఆదిరెడ్డి, గుండె వెంకటేశ్వర్లు, అనంతుల శంకరయ్య, దర్శనం నర్సింహ, కె జవహర్‌లాల్, ఠాగూర్, సంద యాదయ్య, ఏ.వెంకట్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సాయుధ పోరాట వారోత్సవాలు

నల్లగొండ టౌన్: చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. నల్లగొండలో మంగళవారం నిర్వహించిన సీపీఎం పట్టణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, తుమ్మల పద్మ, అవుట రవీందర్, గాదె నరసింహ, అద్దంకి నరసింహ, గంజి నాగరాజు, గుండాల నరేష్, సర్దార్ అలీ పాల్గొన్నారు.

13న జాతీయ మెగా లోక్ అదాలత్

నల్లగొండ: జాతీయ మెగా లోక్ అదాలత్‌ను నల్లగొండలో ఈ నెల 13న నిర్వహించనున్నట్లు వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల కేసులు ఉన్న కక్షిదారులు లోక్ అదాలత్‌లో పాల్గొని రాజీపడి పరిష్కరించుకోవాలన్నారు. క్రిమినల్ కంపౌండబుల్, సివిల్ తగాదా, ఆస్తి విభజన, కుటుంబపరమైన నిర్వహణ, వైవాహిక సమస్యలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టీ కేసుల్లో ఉన్నవారు లోక్ అదాలత్‌లో పాల్గొనవచ్చని తెలిపారు.

నిబంధన ఉపసంహరించుకోవాలి

నల్లగొండ టూటౌన్: విద్యార్థులు పుస్తకాలను గ్రంథాలయంలోకి తీసుకురావొద్దని ఇటీవల ఎంజీయూ లైబ్రరీ అసిస్టెంట్ ద్వారా జారీ చేసిన సర్క్యులర్‌ను ఎంజీయూ ఏబీవీపీ కార్యదర్శి హనుమాన్ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సర్క్యులర్ విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగించే నిర్ణయమన్నారు. నిబంధన ఉపసంహరించుకోకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.

రేషన్ బియ్యంపై అపోహలు వద్దు


రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న రఘునందన్

మర్రిగూడ : రేషన్ బియ్యంపై ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని, వాటిలో అనేక పోషకాలు ఉన్నాయని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ అన్నారు. మంగళవారం మర్రిగూడ, యరగండ్లపల్లిలోని రేషన్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ బియ్యంలో అక్కడక్కడ తెల్లగా ఉండే బియ్యం గింజలపై కొంతమందికి అపోహ ఉందని, ఆ బియ్యం పోర్టిఫైడ్ రైస్ అని అన్నారు. పోర్టిఫైడ్ బియ్యం వల్ల ప్రజలకు పోషకాలు అందుతాయన్నారు. పోర్టిఫైడ్ బియ్యంలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 ఉంటాయని, బియ్యాన్ని కడిగేటప్పుడు వాటిని తొలగించవద్దని సూచించారు.

నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ: తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ సర్వసభ్య సమావేశం మంగళవారం నల్లగొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా పురం రాంబాబు, కార్య నిర్వాహక అధ్యక్షుడిగా డెంకల సత్యనారాయణ, కార్యదర్శిగా తిరుగుడు శ్రీనివాస్, అదనపు కార్యదర్శిగా రమావత్ బాలు, సంయుక్త కార్యదర్శిగా ఎస్.లింగస్వామిలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మ చెట్ల వెంకటయ్య, అధ్యక్షుడు టి.జైపాల్‌రెడ్డి, కంపెనీ కార్య నిర్వాహక అధ్యక్షులు నేతకాని వెంకన్న, మేరెడ్డి రామిరెడ్డి పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని కమిటీ సభ్యులు అభినందించారు.

డిజిటల్ లిటరసీపై శిక్షణ


ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న లచ్చిరాం

మర్రిగూడ : మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శివన్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డిజిటల్ లిటరసీపై రిసోర్స్ పర్సన్స్ ఉదావత్ లచ్చిరాం, బాల్తి రజనీకాంత్, సబావత్ వెంకట్‌కుమార్ శిక్షణ ఇచ్చారు. అనంతరం తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శారదా, మాలతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఐతరాజు నాగయ్య, విఠల్, లక్ష్మీ, రాజేశ్వరి, స్వరాజ్యం, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి


నల్లగొండ: కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి


నల్లగొండ టూటౌన్ : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంజీయూ వీసీ, విద్యార్థులు


జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..

నల్లగొండ: కాళోజీ నారాయణరావు జయంతిని మంగళవారం నల్లగొండలోని కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి అదనపు ఎస్పీ రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, డీపీఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంజీ యూనివర్సిటీలో ..

నల్లగొండ టూటౌన్: నల్లగొండలోని ఎంజీ యూనివర్సిటీలో మంగళవారం ప్రజాకవి కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి యూనివర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్వాల రవి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణప్రియ, బెల్లి యాదయ్య, మునాస వెంకట్, అంజిరెడ్డి, మధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డైట్ కళాశాలలో..

నల్లగొండ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ, రచయిత మేరెడ్డి యాదగిరిరెడ్డి , ముదిగొండ మురళీకృష్ణ, నరేందర్‌రెడ్డి, భానుప్రకాష్, స్వాతి, విద్యార్థులు వినోద్, హనుమంతు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో..

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కాళోజీ నారాయణరావు జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ, కవులు పున్నా అంజయ్య, యాదగిరిరెడ్డి, అలెగ్జాండర్, గ్రంథాలయ సిబ్బంది యన్.నరసింహారెడ్డి, కట్టనాగయ్య, ఎమ్.రాజేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాలలో ..

ఎన్జీ కాలేజీలో తెలుగు శాఖ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డా.బట్టు కిరీటం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నర్సింగు కోటయ్య, ఎం .వెంకటరెడ్డి, కంబాలపల్లి శివరాణి, డా.బొజ్జ అనిల్ కుమార్, డాక్టర్ మల్లేశం, ఎం.సావిత్రి, గోవర్ధన గిరి, ప్రభాకర్, లింగస్వామి, భూపాల్, టంగుటూరి అంజయ్య, డి.అంజయ్య, జాజుల దినేష్, అంకుస్, నాజియా, నస్రీన్, హస్రత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

సిలివేరు సాహితీ కళాపీఠం ఆధ్వర్యంలో..

సిలివేరు సాహితీ కళాపీఠం ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ పట్టణంలో కాళోజీ జయంతి నిర్వహించారు. నల్లగొండలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం గ్రంథాలయంలో సిలివేరు లింగమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జీవకవి మునాసు వెంకట్, కవి చింతోజు మల్లికార్జున్, పెరుమాళ్ళ ఆనంద్, సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య, గంగాధర నరసింహ, కోమటి మధుసూదన్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, ఐక్యూసీ కోఆర్డినేటర్ శ్రీనివాసాచారి, అధ్యాపకులు నాగు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్, నర్సింహాచారి, మధుసూదన్‌రెడ్డి, శివశంకర్, రవీందర్, ఉపేందర్, సుభాషిణి పాల్గొన్నారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్‌లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా కవి కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, రిటైర్డ్ హెచ్‌ఎం తాటి చంద్రమౌళి, ఎస్ఎంసీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, ఆవుల జానయ్య, ఉపాధ్యాయులు లుకేందర్‌రెడ్డి, కైలాసం, యుగేందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, విజయలక్ష్మీ, యాదగిరిరెడ్డి, యశోధరారెడ్డి, రాధ, రవీందర్, సంతోష, వెంకటేశం, బుచ్చయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం కాళోజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ చలపతి, ఏపీఓ కడెం రాంమోహన్, మద్ది సులోచన, కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్.పుణ్యవతి, ఉపాధ్యాయులు వోలేటి రాధాకృష్ణ, సైదులు, శంకరయ్య, గోవర్ధన్, శ్రీలత, సమీనబేగం పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయల్లో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఉమేష్ ఎంపీఓ సుధాకర్, సూపరింటెండెంట్ రజిత, ఆర్ఐ భవాని, సర్వేయర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్: కాళోజీ జయంతి సందర్భంగా మంగళవారం కనగల్ తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాల్లో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ బి పద్మ, ఎంపీడీఓ కే.సుమలత, డీటీ పార్వతమ్మ, ఎంపీఓ ఎం.వీరబాబు, సీనియర్ అసిస్టెంట్ వై.విష్ణుశ్వర్ రెడ్డి, ఆర్ఐ డి.సునీత, ఏఆర్ఐ ఎం,యాదగిరి సరిత తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : కాళోజీ నారాయణరావు జయంతిని మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం, ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ జి.చినమునయ్య, సూపరింటెండెంట్ యాకుబ్, సీనియర్ అసిస్టెంట్ పార్వతి, జూనియర్ అసిస్టెంట్ శ్రీదేవి, ప్రిన్సిపాల్ వి.వెంకటేశం పాల్గొన్నారు.


మర్రిగూడ : ఆదర్శ పాఠశాలలో..


కనగల్ మండల కేంద్రంలో..



కట్టంగూర్ : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ


కేతేపల్లి: కొత్తపేటలో మాట్లాడుతున్న హెచ్‌ఎం


చిట్యాల: పెద్దకాపర్తిలో..


నార్కట్‌పల్లి : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ ఉమేష్


నకిరేకల్ : బహుమతి అందిస్తున్న అధ్యాపకులు


రామగిరి (నల్లగొండ): కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కవులు

అక్షరాస్యత సర్వే

నల్లగొండ టూటౌన్: ఎంజీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్–సైన్స్ సోషల్ సైన్సెస్ జాతీయ సేవా పథకం యూనిట్–2 ఆధ్వర్యంలో మంగళవారం దాసరిగూడెంలో జాతీయ సేవా పథకం వలంటీర్స్ ఇంటింటికీ తిరిగి అక్షరాస్యత సర్వే చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ ప్రియ, మద్దిలేటి పసుపుల, అంజిరెడ్డి పాల్గొన్నారు.

పీజీ ప్రవేశ పరీక్షలో ఎన్జీ విద్యార్థుల ప్రతిభ


పూజ


నాగేశ్వరి


తేజశ్రీ


వందన

రామగిరి(నల్లగొండ): పీజీ ఎంట్రన్స్ టెస్ట్‌లో ఎన్జీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫిజిక్స్ సబ్జెక్టులో 11 స్టేట్ ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన కారింగు పూజ 12వ ర్యాంకు, రావుల నాగేశ్వరి–16, రాయంచు తేజశ్రీ–23, గుండెపురి వందన–31వ ర్యాంకు సాధించారు. వీరితోపాటు కళాశాలకు చెందిన నరసింహ స్వామి 33, టి.శరత్–41, మామిళ్ల శ్రీలక్ష్మి –60, టి. అనిత–76, రామ్ తేజ్–98, కె.వేణు –131, అర్జున్–567 ర్యాంకులు సాధించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

కనగల్: మండల కేంద్రంలోని హైస్కూల్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న కందికట్ల కరుణాకర్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం సన్మానించారు. హెచ్‌ఎం సృజనకుమారి, పీడీ కుంభం నర్సిరెడ్డి, కరుణాకర్, జానయ్య రాయలకృష్ణ, సాగర్ పాల్గొన్నారు.

మంత్రిపై ఫిర్యాదు

మునుగోడు: వినాయక నిమజ్జన ఉత్సవాల సందర్భంగా గత శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హిందువులను కించపరిచి క్రైస్తవులు, ముస్లింలను పొగిడారని, మంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మునుగోడు పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, భవనం మధుసూదన్ రెడ్డి, మాదగోని నరేందర్‌గౌడ్, కర్నాటి లింగయ్య, నీరుడు రాజారాం, యాదయ్య, శేఖర్, నాతి నర్సింహ, స్వామి, రమేష్ పాల్గొన్నారు.